ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
23-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 81

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# అందెశ్రీ నాకు అత్యంత ఆప్తుడు: సీఎం రేవంత్

- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు.




## రెండేండ్ల విజయోత్సవాలు ప్రతిబించేలా..

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు
- తెలంగాణ పారిశ్రామిక విధానంపై సమగ్ర ప్రకటన
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం


**హైదరాబాద్, ప్రభాత సూర్య :** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై

2లో

## దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

**ఆత్మాహుతి బాంబర్ ఉమర్‌కు నిధులు**

**డాక్టర్లే నిధులు సమకూర్చారని గుర్తింపు**



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమవుతున్న కొద్దీ పలు కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు 2023 నుంచి కుట్రలు పన్నుతున్నట్టు సమాచారం

2లో

## 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

- 5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర
- ప్రభుత్వ తీరును తప్పుపట్టిన హరీష్ రావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం.





## నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

**మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్**

**గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ**

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది.



## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

- వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్
- గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి
- హిడ్మా తదితరలు ఎన్‌కౌంటర్
- నేడు భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు

# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

**పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు.



2లో



## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

**సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం**

**పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము**



## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

**ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా**

**అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన**

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

2లో

## మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

**ఒక్కరోజే పది గ్రాములపై 1800 పెరుగుదల**

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** బంగారం కొనాలనుకునే వారికి ధరలు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. తగ్గినట్టే తగ్గి భారీగా పెరుగుతున్నాయి.

# దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే వెలుగులోకి రాగా, ఢిల్లీ పేలుడు కేసులో నిందితులుగా ఉన్న డాక్టర్లే స్వయంగా సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్‌కు నిధులు సమకూర్చినట్టు తాజాగా వెలుగుచూసింది. కేసులో నిందితులైన డాక్టర్లంతా కలిసి రూ.26 లక్షలు సమకూర్చినట్టు తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్ రూ.5 లక్షలు, డాక్టర్ అదిల్ అహ్మద్ రాథర్ రూ.8 లక్షలు, డాక్టర్ ముఫర్ అహ్మత్ రాథర్ రూ.6 లక్షలు, డాక్టర్ ఉమర్ రూ.2 లక్షలు, డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు కంటిబ్యూట్ చేసినట్టు చెబుతున్నారు. పోగుచేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేందుకు డాక్టర్ ఉమర్‌కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదాలోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరోవైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారంపై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది. అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

(మొదటి పేజీ తరువాయి)

**పుట్టపర్తి, ప్రభాత సూర్య :** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు.

# మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క రోజులోనే ఏకంగా పది గ్రాములపై 1800 రూపాయలు పెరిగింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,23,980 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం ధర 1,13,650 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 18 క్యారెట్ల ధర 92,900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,25,840 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల ధర 1,15,350 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 94,380 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. 100 గ్రాములపై 300, కేజీపై 3 వేల రూపాయలు పెరిగింది. నిన్న(శుక్రవారం) 100 గ్రాముల వెండి ధర 16,100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,61,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో 100 గ్రాముల వెండి ధర 16,400 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ ధర 1,64,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.

# నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామీప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు, యానాది తదితర గిరిజన తెగలున్నాయి. అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు.

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్‌ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది.

# రెండేండ్ల విజయోత్సవాలు ప్రతిబించేలా..

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్ కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాడ్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌కి నిరసనగా ఆదివారం దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తూ పార్టీ ప్రతినిధి అభయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన రాసిన లేఖలో.. నిరాయుధులైన హిడ్మా, అతడి భార్య రాజే సహా ఆరుగురు మావోయిస్టులను ఏపీ పోలీసులు విజయవాడలో అదుపులోకి తీసుకుని ఆ తరువాత మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో కాల్చి చంపి, దానిని ఎన్‌కౌంటర్‌గా చెప్పుకున్నారని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా చికిత్స కోసం విజయవాడకు వచ్చారని, విప్లవ ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఎస్‌ఐబీ పోలీసులు అతన్ని పట్టుకుని.. 15న అరెస్ట్ చేసి, 18వ తేదీన హిడ్మాను బుటకపు ఎన్ కౌంటర్ చేశారని మావోయిస్ట్ పార్టీ ప్రతినిధి అభయ్ ఆరోపించారు.మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానీకే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

## అందెశ్రీ నాకు అత్యంత ఆప్తుడు: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ

ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది.త




## నాలుగు లేబర్ కోడ్స్ అమలును కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి సీఐటీయూ

**ఇబ్రహీంపట్నం: ప్రభాత సూర్య 22 :** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కు తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం లేబర్ అడ్డలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ ఉత్తర్వుల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం దశాబ్దాల పాటు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగా వచ్చిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకురావడం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. గత ఐదేళ్లుగా ఈ కోడ్స్ అమలుకు ప్రయత్నిస్తున్న మోడీ సర్కార్, కార్మికుల వ్యతిరేకతను పట్టించుకోకుండా కార్పొరేట్ అనుకూల విధానాలను వేగవంతం చేసిందని తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ విజయం తర్వాత కేంద్రం కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఈ కోడ్స్ అమలును తొందరపెట్టిందని ఎల్లేష విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలుతో కార్మికులు తీవ్ర అన్యాయానికి, శ్రమదోపిడికి గురవుతారని, దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా కేంద్రం ఏకపక్షంగా నోటిఫికేషన్ జారీ చేసిందని అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టి, పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధంగానే ఈ కోడ్స్ రూపొందించబడ్డాయని తెలిపారు. తక్షణమే ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, జిల్లా కమిటీ సభ్యుడు పి. జగన్, అలాగే కార్మికులు రాము, రాజు, జయమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం గొప్పదానం.... గొప్ప కార్యక్రమం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 159 వ అన్నదాన కార్యక్రమం గంగారం లో ని హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2900 మందికి హెూప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. అన్న దాన కార్యక్రమం 159 వారాలుగా కొనసాగడం ఏంతో గొప్ప విషయమని తెలిపారు. వేల మంది ఓక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ సంధర్భంగా హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి సేవా సమితి

**నల్గొండ నవంబర్ 22 ప్రభాత సూర్య :** నల్లగొండ: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతవర్ష జన్మదినోత్సవ మహెూత్సవ వేడుకులు భారత దేశం లోనే కాకుండా 140 దేశాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు జరుపుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయి. నల్లగొండ పట్టనం లో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యం లో శ్రీ సత్య సాయి శత వర్ష మహెూత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో సేవా కార్యక్రమములతో నిర్వహించబడుతున్నాయి. 19 నవంబర్ నుండి కార్యక్రమములు ప్రారంభం అయినాయి. 19 నుండి 23 నవంబర్ వరకు ప్రతి రోజు ఉదయం నగర సంకీర్తన , సాయంత్రం భజన మరియు సత్సంగం నిర్వహించ బడుచున్నది. 19 నాడు మహిళా దినోత్సవం నిర్వహించబడింది. ఈ రోజు 100 మంది బీద కుటుంబాల మహిళలకు చీరలు ఇవ్వటం జరిగింది. 20 నాడు మహా నారాయణ సేవ ద్వారా మంచి భోజనం 100 మందికి అందించటం జరిగింది. 21 నాడు పానగల్ లోని చారుమతి చిన్న పిల్లల ఆశ్రమం లో బాలవికాస కార్యక్రమము నిర్వహించబడినది. ఇందులో బాలికలకు ఆధ్యాత్మిక శ్లోకాలు, భజనలు నిర్వహించి వారికి ఆటల పోటీల కార్యక్రమము నిర్వహించబడినది. బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు 22 నాడు శ్రీ సత్య సాయి బాబా వారి పల్లకి



సేవ నిర్వహించబడింద. స్వామి వారిని పల్లకి లో పల్లకి యాత్ర భజనలు ,కీర్తనలతో మరియు పద్మనగర్ కాలనీ కో లాట బృందం తో పట్టణ పురవీధుల్లో ప్రజలకు బాబా వారి దర్శనం కల్పించబడింది. మహిళా గృహస్తులు స్వామి వారిని హారతులతో స్వాగతం పలికారు. ప్రజలందరికి పులిహెూర మరియు స్వీట్ ప్రసాదం గా ఇవ్వటం జరిగింది. అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో బాబా వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమములో మహిళా, పురుష సేవాదళ్ సభ్యులు, భక్తులు, బాలవికాస విద్యార్థులు ,కాలనీ వాసులు ,పురప్రముఖులు శ్రీ సత్య సాయి సేవా సమితి నల్లగొండ, కన్వీనర్ పున్నా విశ్వేశ్వర్ ఆధ్వర్యం లో పాల్గొన్నారు.

## బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పించాలి: చైర్మన్ మునస ప్రసన్నకుమార్

**నల్గొండ నవంబర్ 22 ప్రభాత సూర్య :** నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్గొండ జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో కుల సంఘాల , అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మున్నాసు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి దేశంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని, ఎందుకు రాజ్యాంగ సవరణ కోసం కాంగ్రెస్ బిజెపి లు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని లేనిపక్షంలో, ఆయా పార్టీలను బీసీ వ్యతిరేక పార్టీలుగా ప్రకటిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రేపు జరగబోయే పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ జరిపించాలని బీసీలకు చట్టసభల్లో , స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగి స్తామని హెచ్చరించారు. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతిరేకంగా కొనసాగుతుంది అన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికలను అపరాదని,



గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని రాజ్యంగంలోని 243/ డి6 సెద్యూల్ స్పష్టంగా ఉందని అన్నారు. కానీ, రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. బీసిలు ఎంత ఉన్నారో.. తనుకు అంత రిజర్వేషన్లు ఇవ్వాలినసందేనని డిమాండ్ చేశారు. బిసి బిల్లును పార్లమెంట్లోనూ పెట్టాలని పోరాడు తున్నామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులు చీర పంకజ్ యాదవ్,కొలగాని పర్వతాలు,గుంటోజు వెంకటాచారి,గౌరవ సలహాదారులు చిలకరాజు చెన్నయ్య,మిర్యాల యదగిరి,విద్యార్ది జేఏసీ జిల్లాచైర్మన్ అయితగోని జనార్దన్ గౌడ్, మైనారిటీ జేఏసీ చైర్మన్ అబ్దుల్ ఖదీర్, ప్రదాన కార్యదర్శి గజ్జి అజయ్ యాదవ్, జేఏసీ వైస్ చైర్మన్లు ??మార్గం సతీష్, చిలకరాజు సతీష్‌కుమార్, వడ్డెబోయిన రామకృష్ణ, కో-ఆర్డినేటర్ చెన్నూరి భరద్వాజ్ యాదవ్,సంయుక్త కార్యదర్శులు అనంత నాగరాజుగౌడ్,గడగోజు విజయ్, కన్వీనర్లు కర్నాటి యాదగిరి,తలారి యదగిరి,కో కన్వీనర్లు పగిల్ల సైదులు, యూత్ జేఏసీ మల్లెబోయిన సతీష్ యాదవ్, టౌన్ జేఏసీ చైర్మన్ పుట్ట వెంకన్న గౌడ్, వైస్ చైర్మన్ చెన్నోజు రాజు, అంబటి శివ, బాతుక సతీష్ యాదవ్, పులిపాటి జీవన్, యోగానంద్,జెర్రిపోతుల రమేశ్ గౌడ్, కూరెళ్ళ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించినా సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య:** మాదాపూర్ లో నీ శిల్పారామంలో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" సందర్బంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కథక్ మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. డాక్టర్ చంద్రతప సహా రాయ్ శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో సరస్వతి వందన, శివ వందన, దమర్ , దాద్రా తాల్, రూపక తాల్, ఝూప తాల్, తీన్తాల్, గంగ అవతరం అంశాలను ఆరాధ్య, చారుష,హర్షిక, బ్రాహ్మణి, వందన ప్రీతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి ఆర్ ఎల్ సాహితి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో అంబ పరాకు, గణేష్ పంచరత్న, బ్రహ్మ కడిగిన పాదము, బొమ్మ బొమ్మ, ఇదిగో భద్రాద్రి, కృష్ణ కృష్ణ, బృందావన నిలయే,అదిగో అల్లదిగో, నామ నారాయణ, మంగళం అంశాలను కళాకారులు మహతి, హంసిని, భవాని, అమృత, సంజన, కావ్య, దివిజ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# వైష్ణవి టెక్నో పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది

### లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (ప్రభాత సూర్య) :** జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు ఆదేశాల ధిక్కరణ... కంటెంప్ట్ కేసు వేస్తా

## అధికారుల తీరుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ఫైర్





**బాలానగర్, నవంబర్ 22 (ప్రభాత సూర్య) :** అక్రమ నిర్మాణం పట్ల చర్యలు చేపట్టని అధికారులపై కోర్టు ధిక్కరణ కింద తప్పకుండా కేసు వేయాల్సి వస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినాయకనగర్ కాలనీలో అనుమతులకు మించి అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మించారు. అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవాలని పదే పదే కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. సర్కిల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అప్పటి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను, ప్రస్తుతం అపూర్వ చౌహాన్ కు కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని తెలిపారు. అభిలాష అభినవ్ చర్యలు చేపట్టాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో హై కోర్టులో కేసు వేయాల్సి వచ్చిందని అన్నారు. నెల రోజుల్లో అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టి కోర్టుకు తెలపాలని కోర్టు కోరింది. అప్పటికీ అధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద కేసు వేయడం జరిగిందని తెలిపారు. సుమారు సంవత్సరం గడుస్తున్నా అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి అక్రమ నిర్మాణం పట్ల హైకోర్టు చెప్పిన మాటలను గుర్తు చేయడం జరిగిందని అన్నారు. అపూర్వ చౌహాన్ ఎట్టకేలకు స్పందించి కూల్చివేతలకు పోలీసు బందోబస్తును ఇవ్వాలని బాలానగర్ పోలీసులకు ఒక లేఖ కూడా రాశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మళ్ళీ ఒక లేఖను మళ్ళీ బాలానగర్ పోలీసులకు బందోబస్తు విషయంలో రాశారు. అక్రమ నిర్మాణం కూల్చివేసేందుకు అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల అధికారుల మీద హై కోర్టులో కోర్టు ధిక్కరణ కింద కంటెంప్ట్ కేసు వేస్తానని తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు





## నేరాల నియంత్రణకు కాలని సంక్షేమ సంఘాల సహకరించాలి

### జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం సూచన

**కూకట్ పల్లి, నవంబర్ 22 (ప్రభాత సూర్య) :** సంక్షేమ సంఘాల సభ్యుల సహకారంతో నేరాలను నియంత్రించి నిందితులను శిక్షించగలమని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం తెలిపారు . కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బస్తీలో చేపట్టే అక్రమ పార్కింగ్ల ద్వారా ఎవరికైనా అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటుగా ప్రమాదాలు చోటు చేసుకునే ఆస్కారం ఉందన్నారు. అంబులెన్స్ ఇతర వాహనాలు సరైన సమయంలో చేరుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న వారు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా గంజాయి సేవించే యువతతో నేరాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. గంజాయి విక్రయాలు వాడకాలను పూర్తిగా నిషేధించాలంటూ అవగాహన కల్పించారు. బస్తీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను ఇట్టే నియంత్రించగలమన్నారు. బస్తీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తూ ప్రజలను తికమక పెడుతూ అసత్య ఆరోపణలు చేసే వారిపై ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయలకే 20 లీటర్ల వాటర్ ప్లాంటును సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పి. ధర్మారావు, అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, కె.వి.రాజు, రాపోలు తిరుపతిరెడ్డి, వనం ఆంజనేయులు, ఎం శ్రీనివాస్, ముత్యం వెంకట్ రెడ్డి, తడకల రాజిరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తాటి కిరణ్, హనుమంత రెడ్డి, ప్రకాష్, లక్ష్మమ్మ, మనక్క, సులోచన, శివ, యాదవ రెడ్డి, కనకయ్య, మహిళా నేతలు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచినీటికి ఇబ్బంది కాకుండా సింగూరు ప్రాజెక్టు రిపేర్ పనులు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 22 :** ప్రజలకు మంచినీటికి, రైతులకు వ్యవసాయం కు ఇబ్బంది కాకుండా సింగూరు ప్రాజెక్టు రిపేర్ పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను కోరారు. నేడు సంగారెడ్డి లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం సింగూర్ ప్రాజెక్టు పై సంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజాంబాద్ జిల్లాల ప్రజలు మంచినీటి కోసం ఆధారపడి ఉన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టు లో 16టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఆ నీటిని త్రాగు, సాగు కేటాయించి వినియోగించేటట్లుగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సింగూర్ నీటిని వృధా చేయకుండా వ్యవసాయానికి మళ్ళిచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు జిల్లా లో గతంలో లాగా తాగునీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు నర్సింలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు పంపిణి...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ కమిటీ హాల్ లో అన్నా అంటే నేనున్నా అంటూ, ఎక్కడ సమస్యలు ఉన్న అందుబాటులో ఉంటూ, నిత్యం ప్రజల వెంటనే ప్రజలతో ఉంటూ, తమదైన శైలిలో ఒక పక్క పార్టీ అభివృద్ధికి మరో పక్క ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తూన్నా శేరిలింగంపల్లి గ్రేటర్ హైదరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆటో కార్మికులు పడుతున్న ఇబ్బందులు చూసి ఎం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా మసీద్ బండ, హెచ్ సి యూ డిపో, డిఎల్ఎఫ్ , ఇన్ఫోసిస్ , ఐఐఐటి ఆటో యూనియన్ డ్రైవర్లకు కాకి చొక్కాలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు చొక్కాల పంపిణి చేయడం ఆనందంగా ఉంది అంటూ ఇలాంటి కార్యక్రమాలు ఎం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా మరిన్ని నిర్వహిస్తామని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న ఎం ఆర్ వై ఫౌండషన్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్ ఐ రమేష్ కు శాలువా తో సత్కారించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు, అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లకు ధన్యవాదాలు తెలియజేసారు.....ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్ ఐ రమేష్,శేరిలింగంపల్లి ఆటో యూనియన్ సభ్యులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ గోపనపల్లి రంగనాథ స్వామి ఆలయం వద్ద, వివేకానంద నగర్, విజయ నగర్ కాలనీలో, చందా నగర్ అపర్ణ గార్డెనియా గేటెడ్ కమ్యూనిటీలో మరియు తారానగర్ తుల్జా భవానీ ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవ కార్యక్రమాలలో సన్నిహితులు, శ్రేయోభిలాషుల ఆహ్వానం మేరకు పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చేపట్టడం వలన ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ఉంటాయని హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజ కరపత్రం ఆవిష్కరణ

**శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆశీస్సులతో**

**శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆహ్వానము**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 22( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం 07 -12-2025 రోజున ఉదయం10 గంటలకు శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆశీస్సులతో శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆహ్వానము. పూజా స్థలం శ్రీరామలింగేశ్వర దేవాలయం ( చౌరస్తా) నిర్వహించబడును. ఈ మహా పడిపూజ సందర్భంగా ఈరోజు రామాలయం వద్ద అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. (అలాగే శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణం గురించి నిధుల సేకరణ కార్యక్రమం కావున దాతలు సహకరించగలరని మనవి) ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి. శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, చిలువేరు జంగయ్య గురుస్వామి, బాలగోని బాలరాజు గురుస్వామి, వెంకన్న గురుస్వామి, తెలంగాణ బిక్షం గురుస్వామి, చిలువేరు బాబు గురుస్వామి, దూసరి శ్రీశైలం గురు స్వామి, బొడ్డుపెల్లి కృష్ణ గురుస్వామి, వీరమల్ల మణికంఠ, గజ%శీ% శ్రవణ్, చింతల సాయి చరణ్, పానకట్ల అనిల్, కొప్పు అరుణ్, టేకుమట్ల నగేష్, నీళ్ల శ్రీశైలం గౌడ్, పల్లె ఆనంద్ గౌడ్, బొమ్మల రఘుగౌడ్, ఉప్పల రాజయ్య, చిలువేరు శీను, చిలువేరు గణేష్, హరి ప్రసాద్ పంతులు, ఇరుకుల్ల సురక్షితం, వీరమల్ల ఓంకార్, రాపోలు బిక్షం, చిలువేరు అంజయ్య, వెంకటేష్, కృష్ణ, బద్దుల మల్లేష్ , ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## అన్నమయ్యపురంలో కన్నుల విందుగా నృత్యార్చన.....



**కొండాపూర్ ప్రభాత సూర్య :** అన్నమాచార్య భావనా వాహిని వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు ఆధ్వర్యంలో అన్నమయ్య సమేత శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి కన్నుల విందుగా నృత్యార్చన జరిగింది. కుమారి, శ్రావ్య శ్రీ నివాస్, కుమారి సుధా మాధూరి, శ్రీ చిన్మయి కలిసి శ్రీ మత్ త్వధియ గురు స్తుతి, వచ్చెను అలమేలు మంగ, కులుకగ నడవరో, ముద్దుగారే యశోద, మరకథ మణిమయ చేల, పలుకుతేనెల తల్లి వంటి ప్రజాదరణ పొందిన కీర్తనలకు కూచిపూడి నృత్యంలో ప్రదర్శించి విచ్చేసిన భక్తులందరి మన్ననలందుకున్నారు. తదనంతరం కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ గారు జ్ఞాపికను అందించారు. చివరిగా శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.



## నల్గొండలో సృజన డెంటల్ హాస్పిటల్ ప్రారంభం - డాక్టర్లు సృజన,వంశీకృష్ణ

**నలగొండ నవంబర్ 22 ప్రభాత సూర్య:** దంత సమస్యలకు చక్కటి చికిత్స అందిస్తామని సృజన డెంటల్ హాస్పిటల్ డాక్టర్లు సృజన,వంశీకృష్ణ లు పేర్కొన్నారు.శనివారం నటరాజ్ థియేటర్, కీర్తి హాస్పెటల్ సమీపంలో నూతన డెంటల్ హాస్పిటల్ వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడారు దంత సమస్యలలో దంత క్షయం, లేదా కావిటీలు చిగుళ్ల వ్యాధులు, పంటి నొప్పి,దంతాలు ఊడిపోవడం వంటివి సాధారణమైనవన్నారు.ఈ సమస్యలకు సరైన దంత శుభ్రత పాటించకపోవడం,ఆహారపు అలవాట్లు,ధూమపానం, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయన్నారు. ప్రతిరోజు బ్రష్ చేయడం,ఫ్లాస్ చేయడం క్రమం తప్పకుండా దంతవైద్యుడిని సంప్రదించాలని చెప్పారు.సాధారణంగా దంత సమస్యలు దంత క్షయం నోటిలోని చక్కెరలను ఆమ్లాలుగా మార్చినప్పుడు ఇది ఏర్పడుతుందని,ఇది దంతాలను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.దుర్వాసన,దంతాలపై నల్ల మచ్చలు,పంటి నొప్పి, చిగుళ్ల వ్యాధి,చిగుళ్లు వాపు, ఇన్ఫెక్షన్‌కు గురి కావడం జరుగుతుందని తెలిపారు. సృజన డెంటల్ హాస్పిటల్ లో చక్కటి అదునాతన వైద్య పరికరాలతో చికిత్స అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరండి..! చేర్పించండి..!!

### టిఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ పిలుపు




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 22:** బీసీ రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా ఏర్పడి హారహర్నిశలు బీసీ ల అభ్యుదయం, సబ్బండ వర్గాలలోని పేద ప్రజల కొరకు పనిచేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పని చేయుటకు ముందుకు రావాలని టిఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ ప్రజలకు, యువతకు పిలుపునిచ్చారు. రాబోయే 2028 వ సంవత్సరం లొ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణ లొ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీలో చేరే వాళ్ళు తమను గాని ఆయా జిల్లా అధ్యక్షులను కలిసి పార్టీలో చేరాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనిల్ 92473 74451, మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ 95428 54882, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతి 97049 51951 లను సంప్రదించి బీసీ ఉద్యమంలో చేరాలని జ్యోతి పండల్ కోరారు. రాబోయే స్థానిక సంస్థల్లో టీఆర్పీ పార్టీ తన సత్తా చాటనుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ - మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ నవంబర్ 22 ప్రభాత సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రైస్ మిల్లుల కొరతను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించే బాధ్యతను కూడా వారికి అప్పగించాలని ఆలోచించినట్లు తెలిపారు. ప్రభుత్వమే మహిళా సంఘాలకు రుణం మంజూరు చేసి ఆర్ అండ్ బి శాఖ ద్వారా రైస్ మిల్లులు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. శనివారం మంత్రి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీకార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పైలెట్ పద్ధతిన నల్గొండ జిల్లాలో మహిళల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని, జిల్లాలో రైస్ మిల్లుల కొరతను ఈ విధంగా తీరుస్తామని ,ఇందుకుగాను వారికి ముందుగా రుణాలు అందజేసి రైస్ మిల్లులను వారే నిర్వహించుకునేలా దానిపై వచ్చే లాభం ద్వారా ప్రతినెల తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా, తద్వారా లాభం పొందే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన స్థలాలను చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వచ్చే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులు ఏర్పాటు చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతినెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆత్మగౌరానికి తగ్గట్టుగా మహిళా సంఘాల కే కాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రివర్గం చీరల డిజైన్ కు ఏడాది పాటు ఆలోచించి మంచి నాణ్యమైన చీరలను మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హఫీజ్ ఖాన్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పబ్బు రాజు గౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు





### దేవాలయాలలో ప్రత్యేక పూజలు

### బత్తుల విప్లవ కుమార్ గౌడ్ చే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు....

**చౌటుప్పల్.నవంబర్ 22. ప్రభాత సూర్య :** మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజ్ గౌడ్ దంపతుల 28 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శనివారం చౌటుప్పల్ 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు దేవాలయాలలో దంపతుల పేరు మీద ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డులోని బాలాజీ రామకృష్ణ దేవాలయం సన్నిధానంలో బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... యువ నాయకులు పబ్బు రాజు గౌడ్ రాజు గౌడ్ దంపతులకి 28వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, వారు రాజకీయంగా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ సైదులు గౌడ్ ,మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కామిశెట్టి భాస్కర్, పాశం సంజయ్ బాబు, దాచపెల్లి ప్రకాష్, మరగొని శేఖర్ గౌడ్, సుర్వీ మహేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్, మలిగే మల్లేష్, రాచకొండ భార్గవ్, సందగళ్ళ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి




**తుర్కయంజాల్, నవంబర్ 22,ప్రభాత సూర్య:** కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాగర్ రహదారి బ్రాహ్మణపల్లి చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం 1.వేతనాల కోడ్ (2019), 2.పారిశ్రామిక సంబంధాల కోడ్(2020), 3.సామాజిక భద్రత కోడ్ (2020), 4.వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ (2020) నవంబర్ 21 2025 నుండి అమలు చేయడాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదనీ నాలుగు లేబర్ కోడ్ లు గనుక అమలైతే కార్మిక నిబంధనలను సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్తానంలో నాలుగు లేబర్ కోడ్ లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని, ఆత్మనిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం భరితగించి కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చి కార్మికుల శ్రమను వార సృష్టించిన సంపదనంతా కొల్లగొట్టేందుకు ప్రయత్నం చేయడమేనని అన్నారు కనుక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ యం.సత్యనారాయణ నాయకులు పగిల్ల మధు, మద్దెల యాదయ్య, ఆటో యూనియన్ నాయకులు జక్కా హనుమంత్ రెడ్డి,సామ వెంకట్ రెడ్డి,గుండా బాలరాజ్,బండ బీరప్ప,హరీష్,యాదగిరి,గుడ్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహాపడి పూజకు ఎమ్మెల్యేకి ఆహ్వానము

**వనపర్తి ప్రభాత సూర్య:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో ఈనెల 26న సుబ్రహ్మణ్య షష్టి అనంతరం మహా పడిపూజ మహెూత్సవానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మొదటి ఆహ్వాన పత్రికను కొత్తకోట అయ్యప్ప సేవా సమితి బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కలిసి అందజేశారు. ఈనెల 26న నిర్వహించే సుబ్రహ్మణ్య షష్టి రోజున ఉదయం గణపతి హెూమం, కలశ,కావడిపూజ,ఊరేగింపు అభిషేకాలు, అన్నదానం, అనంతరం సాయంత్రం జరిగే మహా పడిపూజ కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కొత్తకోట అయ్యప్ప సేవా సమితి గోపాలకృష్ణ గురుస్వామి తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ధూపం నాగరాజు గురుస్వామి, ఉపాధ్యక్షులు లింగేశ్వర్ గురుస్వామి, కోశాధికారి గంగాధర్ గురుస్వామి, సుధాకర్ రెడ్డి గురు స్వామి, బాలకృష్ణ రెడ్డి గురుస్వామి, విశ్వనాథం సాయి, భాస్కర్ రెడ్డి, యాదిరెడ్డి,రఘునాథ్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## సహస్ర వేదిక్ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 22( ప్రభాత సూర్య):** సహస్ర వేదిక్ సేవాసమితి ఆధ్వర్యంలో చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సహకారం తో ఉచిత బ్యాగ్ లను పంపిణి చేయడం జరిగింది.విద్యార్థులకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్నతనం నుండే సేవా భావాన్ని అలవార్చుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉష్కాగుల గిరి బాబూ,మకాం రాఘవేంద్ర,పగిడిమర్రి కార్తీక్,కోగురి శ్రవణ్,బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

## 108,102 సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి

### వనపర్తి జిల్లా మేనేజర్ మహబూబ్

**పెబ్బేరు నవంబర్ 22 ప్రభాత సూర్య:** ప్రమాదాలు జరిగిన అత్యవసర పరిస్థితుల్లో అత్యవసర సేవలు అందించేందుకు 108,102 సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా మేనేజర్ మహబూబ్ 108,102, సిబ్బందికి సూచించారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అధికారులు సమావేశమై ఈ రెండు సర్వీసులను ప్రజలు ఆపద సమయంలో వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా మేనేజర్ మహబూబ్ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగిన అత్యవసర పరిస్థితుల్లో అత్యవసర సేవలు అందించేందుకు 108,102 సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గర్భిణులను ప్రసవ సమయంలో ఆసుపత్రికి అంబులెన్స్ లోనే తరలించేలా క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సిబ్బందికి సూచించారు.సిబ్బంది సేవలను అధికారులు మెచ్చుకొని, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డా.సుధారాణి,సూపర్‌వైజర్ లీలమ్మ,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డిఆర్ఓ రాజేష్, 108 పైలట్ ఖాజా మరియు 102 పైలట్ వేణు పాల్గొన్నారు.







# మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు

**కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం**

**సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు ధనిక రాష్ట్రం, లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారు కేసీఆర్ కుటుంబం**

**ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు, నవంబర్ 22( ప్రభాత సూర్య):** మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని లక్షల కోట్ల






అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటి, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు

**మద్యం నియంత్రణ పై మహిళల హర్షం**

2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు... మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం నియంత్రణపై మహిళలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్, మహిళా సంఘాల గ్రూపు లీడర్లు తదితరులు పాల్గొన్నారు...

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

- మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
- మెదక్ జిల్లా లో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు
- పండగ వాతావరణం లో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం
- మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కార్మిక గనులల శాఖ, మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని అన్నారు. లక్ష 26 వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్ అందించామని చెప్పారు.900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు చెప్పారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల ప్రయాణం ద్వారా ఆర్టీసీ కి అందించామన్నారు. 21 కోట్ల వడ్డీలేని రుణాల అందించామని, రాష్ట్రంలో సమర్థవంతంగా 6 గ్యారంటీ అమలైతున్నాయని తెలిపారు. ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా మెదక్ త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తున్లు పేర్కొన్నారు.మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడ ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు.

నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చెక్కుల కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ప్రతినెల మంత్రి నియోజకవర్గానికి వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం నానిపోయి నల్లగా మారిందని, నల్లగా మారిన ధాన్యాన్ని కొని డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. సన్నాలకు బోనస్ ఇవ్వాలని, కొంత మంది రైస్ మిల్లర్లు దొడ్డు ధాన్యం కొంటలేరని, పంట నష్టం జరిగిన చోట ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని సూచించారు. నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే మంత్రి కి విన్నవించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షలల్లో వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ తో కలసి పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చేర్మెన్లు, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, తహసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# న్యాయవాదిగా పట్టా పొందిన ఎం.డి అఫ్రోజ్

**పెబ్బేరు నవంబర్22 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన ఫారీదా బేగం మజీద్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కుమారుడు పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులుగా అందరికీ సుపరిచితుడైన ఎం.డి ఆఫ్రోజ్ హైదరాబాదులోని మహాత్మా గాంధీ లా కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేసి శనివారం తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసి ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి చేతుల మీదుగా న్యాయవాది పట్టా అందుకున్నట్టు ఎండి అఫ్రోజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలుగా కృషి చేస్తానని రాజ్యాంగబద్ధంగా ప్రతి అంశంపై వారికి వెన్నంటూ ఉండి ప్రజలకు సేవలు చేస్తానని అన్నారు నన్ను ఈ స్థాయికి ఎదగడానికి కృషిచేసిన మా తల్లిదండ్రులకు మరియు బంధుమిత్రులకు రుణపడి ఉంటానని తెలిపారు.పెబ్బేరు పట్టణ ప్రజలు మైనార్టీ సంఘం నాయకులు హార్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న కేంద్రం




**నాంపల్లి, 22 నవంబర్ , ప్రభాతసూర్య:** కార్మికుల శ్రమణి దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మికులందరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత పిలుపునిచ్చారు.శనివారం నాంపల్లి మండల కేంద్రంలో లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల జెండా బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ కు అమలు కు జారీ చేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30న నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, సిఐటియు మండల నాయకులు గాదేపాక మరియమ్మ, సులోచన, ఈరమ్మ, పద్మ, ఎల్లయ్య, నాగార్జున, వెంకటయ్య, ఎల్లేష్, శ్రావణ్, రామస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విమానాల కొనుగోలుకు రూ.7270 కోట్లు!: ఇండిగో




దేశీ విమానయాన కంపెనీ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ విమానాల కొనుగోలుకి సిద్ధపడుతోంది. ఇందుకు సొంత అనుబంధ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐఎఫ్ఎస్‌సీ ప్రయివేట్ లిమిటెడ్‌కు 82 కోట్ల డాలర్లు (రూ. 7,270 కోట్లు) అందించనుంది. ఇండిగో బ్రాండ్ విమాన సర్వీసుల కంపెనీ ఈక్విటీ షేర్లు, నాన్‌క్యుములేటివ్ ఆప్షనల్లీ కన్వర్టిబుల్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు(ఓసీఆర్‌పీఎస్) జారీ ద్వారా పెట్టుబడులను సమకూర్చనుంది. ఒకేసారి లేదా దశలవారీగా వీటి జారీని చేపట్టనున్నట్లు ఇండిగో తెలియజేసింది. నిధులను ప్రధానంగా విమానాల కొనుగోలుకి వినియోగించనున్నట్లు వెల్లడించింది. ఇండిగో ఇప్పటికే 411 విమానాలను కలిగి ఉంది. వీటిలో 365 విమానాలు నిర్వహణలో ఉన్నట్లు విమాన ట్రాకింగ్ వెబ్‌సైట్ ప్లేన్‌స్పాటర్.నెట్ పేర్కొంది.

# వెండినీ కొనలేమా?

## పేదల బంగారానికీ రెక్కలు

## కిలో ధర రూ.1.67 లక్షలకు



బంగారం ధర పగ్గాల్లేకుండా దూసుకెళ్తుంటే, నేను తక్కువేమీ కాదన్నట్లు వెండీ దాన్ని అనుసరిస్తోంది. దీంతో పెట్టుబడిదారులు వెండిపైనా మదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఏడాది క్రితం రూ.95,000 దరిదాపుల్లో ఉన్న కిలో వెండి ధర ఇప్పుడు రూ.1.67 లక్షలకు చేరింది. అంటే ఏడాదిలోనే దాదాపు 70% వృద్ధి లభించింది. పదేళ్ల కాలంలో వెండి ధరలు స్థిరంగా పెరుగుతూ వచ్చినా, కొవిడ్-19 పరిణామాల తరవాత ఒక్కసారిగా పరిస్థితుల్లో మార్పు వచ్చింది. 2015లో కిలో వెండి సగటు ధర రూ.37,825 మాత్రమే.. ఇప్పుడు రూ.1,67,000కు చేరడం గమనార్హం. ప్రపంచ వ్యాప్త అనిశ్చితుల వల్ల ఈక్విటీ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సురక్షితం అని భావించడం వల్లే బంగారం, వెండిపై పెట్టుబడులు పెంచుతున్నారు.

**అంతర్జాతీయ పెట్టుబడి పెట్టేద్దాం**

గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లలో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. 2020 నుంచి పరిస్థితులు మారాయి. పారిశ్రామిక వినియోగం పెరిగి, వెండి 'గ్రోత్ అసెట్'గా మారింది. చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) తాజా గణాంకాల ప్రకారం వెండి ఈటీఎఫ్‌ల నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ రూ.10,000 కోట్లకు చేరింది. ఇందులో రిటెయిల్ మదుపరుల వాటానే 60%. 'బంగారం ఎటూ కొనలేం. ధరల పెరుగుదలలో అదే తరహాలో రాణిస్తున్న వెండినీ మిస్ కాకుండా చూద్దాం' అనే ధోరణి వల్లే చాలామంది వెండి ఈటీఎఫ్‌లు కొనుగోలు చేస్తున్నారు.

**వినియోగం అధికమై**

వెండి వినియోగంలో ప్రపంచంలో అయిదో అతిపెద్ద వినియోగదారుగా భారత్ ఉంది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి గిరాకీ 40% పెరిగిందని చెబుతున్నారు. ఫలితంగా వెండి దిగుమతులు 25% అధికమయ్యాయి. కొన్ని కేంద్ర బ్యాంకుల తరహాలోనే వెండి నిల్వలు పెంచుకోవాలని ఆర్‌బీఐ ఆలోచిస్తోందనే వార్తలూ వస్తున్నాయి. బంగారు ఆభరణాలకు ప్రత్యామ్నాయంగా, పేదల బంగారంగా వెండిని పేర్కొనే వారు. పుత్తడి ధరలు బెంబేలెత్తిస్తున్నందున, వెండి ఆభరణాల వినియోగం మధ్యతరగతి వర్గీయుల్లోనూ వస్తోంది.

**ఈటీఎఫ్‌ల్లో ఒకేసారి మదుపు చేయలేరు**

దేశీయంగా వెండి ధరలు, అంతర్జాతీయ రేట్లకు మించి (ప్రీమియం 5.7%) ట్రేడ్ అవుతున్న నేపథ్యంలో.. కోటక్ సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ మదుపరుల నుంచి ఏక మొత్తం పెట్టుబడులను స్వీకరించడం తాత్కాలికంగా రద్దు చేసింది. క్రమానుగత పెట్టుబడి (సిప్), ఎస్‌టీపీలకు ఏ ఇబ్బందీ ఉండదని పేర్కొంది. ఈ నిర్ణయం ఈనెల 10 నుంచి అమల్లోకి వచ్చింది. 'ఇప్పుడు ఒకేసారి మదుపు చేసేవారు వెండి వాస్తవ ధరకన్నా 10% అధికంగా చెల్లించాల్సి వస్తోంది. మదుపర్లకు నష్టం రాకుండా ఈ చర్య తీసుకున్నాం' అని కోటక్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎండీ, సీఈఓ నీలేష్ షా పేర్కొన్నారు. ఇతర ఫండ్ సంస్థలూ ఇలాంటి చర్యలే తీసుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**జాగ్రత్తగా ఉండాలి**

వెండి ధరల దూకుడు ఆసక్తిగా ఉన్నా.. పెట్టుబడిదారులు చాలా అప్రమత్తంగా మెలగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంగారం ధరలతో పోలిస్తే వెండిలో నిలకడ తక్కువ. కొన్నిసార్లు 50% వరకూ దిద్దుబాటు వచ్చాయని గుర్తు చేస్తున్నారు. 2026 నాటికి కిలో వెండి ధర రూ.2.5 లక్షలకు చేరుతుందని జేపీ మోర్గాన్ లాంటి సంస్థలు చెబుతున్నా, నష్టభయమూ ఉందని మరికొన్ని సంస్థలు పేర్కొంటున్నాయి. ఎవరైనా తమ మొత్తం పెట్టుబడుల్లో 10 శాతానికి మించి దీనికి కేటాయించకూడదని వ్యక్తిగత ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. దేశంలో వెండి సరఫరాలో కొరత తీవ్రంగా ఉంది. అందువల్లే అంతర్జాతీయ ధరలకన్నా, భారతీయ మార్కెట్‌లో వెండి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. సెప్టెంబరు ప్రారంభంలో వెండిపై ప్రీమియం 0.5% కాగా, ఈనెల 9కి 5.7శాతానికి చేరింది. శుక్రవారం ఇంట్రాడేలో ఇది 12 శాతానికి పెరిగింది. ఈ నెలాఖరు వరకు ఇది కొనసాగే అవకాశం ఉందని కోటక్ మ్యూచువల్ ఫండ్ అంచనా వేసింది.

# క్రిప్టో కరెన్సీకి ట్రంప్ షాక్.. చైనాపై అదనపు సుంకాల ఫలితం



అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ట్రంప్ బాధ్యతలు స్వీకరించాక క్రిప్టో కరెన్సీలు దూసుకెళ్లాయి. అతిపెద్ద క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ గతవారంలో 1,25,000 డాలర్ల (సుమారు రూ.1.10 కోట్ల)కు చేరింది. ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో అనుకూల విధానాలు అనుసరించడంతో, వీటి ధరలు దూసుకెళ్తున్నందున, పెట్టుబడులు పెట్టిన మదుపర్లు సంతోషంగా ఉన్నారు. వీరికి ఈనెల 10న గట్టి షాక్ తగిలింది. ఇది కూడా ట్రంప్ నిర్ణయం వల్లే. చైనా ఉత్పత్తులపై ఇప్పటికే 30% దిగుమతి సుంకాన్ని అమలు చేస్తున్న ట్రంప్, మరో 100% సుంకాన్ని వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో క్రిప్టో కరెన్సీల విలువలు ఒక్కసారిగా పతనమై, అంతర్జాతీయంగా క్రిప్టో ట్రేడర్లు 19 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.70 లక్షల కోట్ల) నష్టాలను మూటగట్టుకున్నారు.

**చైనాతో సంబంధం ఏంటి?**

చైనా ఉత్పత్తులపై సుంకాన్ని నవంబరు 1 నుంచి 130% చేస్తామని ట్రంప్ ప్రకటించగానే.. బిట్‌కాయిన్, ఎథేరియమ్, సొలానా, బినాన్స్.. తదితర క్రిప్టో కరెన్సీ ధరలు భారీగా పతనం అయ్యాయి. క్రిప్టో కరెన్సీల్లో చైనా పెట్టుబడులు ఎంతో అధికంగా ఉన్నాయి. చైనా ట్రేడర్ల సంఖ్య కూడా ఎక్కువే. చైనా ట్రేడర్లు పెద్దఎత్తున అమ్మకాలకు దిగడం వల్లే క్రిప్టో కరెన్సీలు భారీగా నష్టపోయాయి. క్రిప్టో ధరలు ఇంకా కొంత దిగివచ్చే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.

**మూడేళ్ల బుల్‌మార్కెట్..**

బిట్‌కాయిన్, ఇతర క్రిప్టో కరెన్సీల్లో దాదాపు గత మూడేళ్లుగా బుల్‌మార్కెట్ కొనసాగుతోంది. చెప్పుకోదగ్గ పతనం ఇప్పుడే కనిపిస్తోంది. బిట్‌కాయిన్ విలువ జీవనకాల గరిష్ఠమైన 1.25 లక్షల డాలర్ల నుంచి తగ్గి, 1,12,160 డాలర్లకు చేరింది. ఇది లక్ష డాలర్ల స్థాయికి దిగిరావచ్చని క్రిప్టో వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అక్కడ ఆగకుండా ఇంకా కిందకు పడిపోతే క్రిప్టోల బుల్‌మార్కెట్ ధోరణి ముగిసినట్లే. కొద్ది రోజుల్లోనే క్రిప్టో కరెన్సీల మార్కెట్ విలువ 4.30 ట్రిలియన్ డాలర్ల నుంచి 3.74 ట్రిలియన్ డాలర్లకు పడింది. దాదాపు 490 బి.డాలర్ల ట్రేడింగ్ వాల్యూమ్ నమోదు కావడం గమనార్హం. బిట్‌కాయిన్ ధర తగ్గడంతో, క్రిప్టో కరెన్సీల మొత్తం మార్కెట్ విలువలో బిట్‌కాయిన్ వాటా 59 శాతానికి తగ్గింది. అరుదైన లోహాల తవ్వకం, ప్రాసెసింగ్, టెక్నాలజీ ఎగుమతులపై చైనా మరిన్ని ఆంక్షలు విధించిన నేపథ్యంలోనే, ఆ దేశంపై ట్రంప్ 100% అదనపు సుంకం ప్రకటించారు. అరుదైన లోహాల తవ్వకం, కరిగించడం, వేరుచేయడం, మెటల్ స్మెల్టింగ్, అయస్కాంత ఉత్పత్తుల తయారీతో పాటు ద్వితీయ వనరుల నుంచి అరుదైన లోహాల రీసైక్లింగ్, వినియోగానికి సంబంధించిన సాంకేతికత పరిజ్ఞానం, వాటి వాహకాల ఎగుమతులకు అనుమతులు పొందడాన్ని చైనా తప్పనిసరి చేసింది. భారత్- చైనాబీ అమెరికా-చైనా మధ్య వాణిజ్య చర్చల్లో అరుదైన లోహాల సరఫరా కీలకాంశంగా ఉంది.

# టాప్‌గేర్‌లో టాటా పంచ్




హైదరాబాద్: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్‌కు చెందిన ఎస్‌యూవీ పంచ్ అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా అమ్ముడయ్యాయి. ప్రస్తుత పండుగ సీజన్‌లో దేశవ్యాప్తంగా అమ్ముడైన ప్యాసింజర్ వాహనాల్లో పంచ్ రెండో స్థానంలో నిలిచింది. గత నెలలో దేశీయంగా అమ్ముడైన ఎస్‌యూవీల్లో టాటా పంచ్ రెండో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఈ కారు పెట్రోల్, సీఎన్‌జీ, ఈవీల్లో లభిస్తున్నది. తొలి సారి కారును కొనుగోలు చేసేవారిలో 69 శాతం మంది ఈ కారుకు ఓటు వేశారు. తెలంగాణ వ్యాప్తంగా అమ్ముడైన ప్యాసింజర్ వాహనాల్లో 21 శాతం పంచ్ వాటా ఉండగా, అలాగే ఏపీల్లో 25 శాతంగా ఉన్నది. 5-స్టార్ భద్రత రేటింగ్ ఇవ్వడంతో కొనుగోలుదారులకు ఫస్ట్ ఛాయిస్‌గా టాటా పంచ్ నిలిచింది.

# గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు.. మార్చి నాటికి 15 లక్షల కోట్లకు

## వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చంటున్న ఇక్రా

న్యూఢిల్లీ: దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది. అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.



# గర్ల్‌ఫ్రెండ్ కాదు కానీ తనతో నాది స్పెషల్ బాండ్!

బాలీవుడ్‌లో ఈ ఏడాది సంచలనం సృష్టించిన మూవీ సయారా చిన్న చిత్రంగా వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. లైగర్ బ్యూటీ అనన్య పాండే కజిన్ అహాన్ పాండే కథానాయకుడిగా పరిచయం అవగా, బాలీవుడ్ నటి అనీత్ పడ్డా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.

**తను నా బెస్ట్‌ఫ్రెండ్**

ఆన్‌స్క్రీన్‌పై జంటగా కనిపించిన వీరు రియల్ లైఫ్‌లోనూ ప్రేమలో పడ్డట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ రూమర్స్‌పై అహాన్ పాండే స్పందించాడు. ఓ ఇంటర్వ్యూలో అతడు మాట్లాడుతూ.. అనీత్ నా బెస్ట్‌ఫ్రెండ్. సోషల్ మీడియాలో అనుకున్నట్లుగా మేము ప్రేమికులమైతే కాదు. మా మధ్య కెమిస్ట్రీ ఉంది. కానీ అది మీరనుకునే కెమిస్ట్రీ కాదు. కెమిస్ట్రీ అంటే రొమాంటిక్ అని అర్థం కాదు. కంఫర్ట్, భద్రత, ఒకరినొకరు చూసుకోవడం.

**ఇప్పుడైతే సింగిల్**

మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది. తనతో ఉన్నట్లుగా నేనెవరితోనూ లేను. అలా అని తను నా ప్రేయసి మాత్రం కాదు. ప్రస్తుతానికి నేను సింగిల్ అని చెప్పుకొచ్చాడు. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయారా మూవీ జూలై 18న విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.570 కోట్లు రాబట్టింది. ప్రస్తుతం ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్

ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా



# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ-వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.



# ప్రేక్షకుల స్పందన సంతోషాన్నిస్తోంది: ప్రియదర్శి



నవనీత్, ప్రియదర్శి, ఆనంది, జాన్వీ

ప్రియదర్శి, ఆనంది హీరో హీరోయిన్లుగా, సుమ కనకాల ముఖ్య పాత్రలో నటించిన సినిమా 'ప్రేమంటే..'. రానా దగ్గుబాటి సమర్పణలో నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న (శుక్రవారం) విడుదలైంది. కాగా, సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి పాజిటివ్ రెస్పాన్స్ లభిస్తోందని చిత్రయూనిట్ పేర్కొంది. విలేకరుల సమావేశంలో ప్రియదర్శి మాట్లాడుతూ – "ప్రేక్షకులు మా సినిమాను చూసి, థియేటర్స్ నుంచి హ్యాపీగా నవ్వుకుంటూ బయటకు రావడం సంతోషంగా ఉంది" అని తెలిపారు. "చాలా క్లీన్ సినిమా అని ఆడియన్స్ చెబుతుంటే హ్యాపీగా ఉంది. మా చిత్రాన్ని థియేటర్స్‌లో చూడాలని ఆడియన్స్‌ను కోరుకుంటున్నాను" అని చెప్పారు నవనీత్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.